## ఊజి ఈగ ఉచ్చుతో మల్బరీ దిగుబడి పెంచవచ్చు

వెదురుకుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

ఊజి ఈగ ఉచ్చులు అమర్చడం వలన మల్బరీ దిగుబడి పెంచవచ్చని రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. మండలంలోని గొడుగుచింత గ్రామంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు మల్బరీ రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊజి ఈగ కుట్టడం వలన పట్టు పురుగులు చనిపోతాయని, దీంతో సుమారు 20 నుంచి 30 శాతం పంట నష్టం జరుగుతుందన్నారు. పంట దిగుబడి పెంచడం కొరకు గదికి నాలుగు ఊజి ఈగ ఉచ్చులు అమరచడం వలన ఊజి ఈగను అరికట్టవచ్చన్నారు. ఉచ్చులో ఊజి ఈగను ఆకర్షించుతుందని, దీంతో ఊజి ఈగను నివారించడం జరుగుతుందని వివరించారు. రైతులు అవగాహనతో ముందుకు వెళ్ళడంతో ఊజి ఈగ బెడద నివారించవచ్చన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో వాటి ఏర్పాటుపై అవగాహన కల్పించి ఊజి ఈగ ఉచ్చులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, సుధాకర్‌లు, పట్టు రైతులు పాల్గొన్నారు.

## జీపీఎఫ్ ప్రతులు దగ్ధం

-గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల ప్రదర్శన

చిత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



మాట తప్పడానికి, మోసం చేయడానికి, అన్యాయం చేయడానికి జీపీఎఫ్ బిల్లు ఇక నిదర్శనమని రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్‌పేర్కొన్నారు. అసెంబ్లీ ఈబిల్లు ఆమోదించిన నేపథ్యంలో గురువారం సాయంత్రం ఎస్టీయు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు సీపీఎస్ ప్రతులను దగ్ధంచేశారు. ఈసందర్భంగా గంటా మోహన్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు కొత్త కోర్కెలు ఏమీ కోరడం లేదని ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఇచ్చిన స్పష్టమైన హామీని గుర్తు చేస్తున్నామన్నారు,. పెన్షన్ అనేది భిక్ష కాదని ఉద్యోగుల మక్కు అని సుప్రీంకోర్టు అభిప్రాయపడుతున్నప్పటికీ దానికి వ్యతిరేకంగా బిల్లు తీసుకురావడం అన్యాయమన్నారు. జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు దేవరాజులు రెడ్డి మాట్లాడుతూ జీపీఎఫ్ అనేది గ్యారెంటీ లేని గజిబిజి పథకం అని విమరి ్శంచారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి, మదన్ మోహన్‌రెడ్డి, ఎస్టీయు నాయకులు చంద్రన్, వరదందామనాయుడు, కమలాపతి,కిషోర్‌కుమార్‌రెడ్డి, సురేష్,కార్తీక్, విజయ్,సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు, .

## ఈఈఈ, ఈసిఈ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్

చంద్రగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ఈఈఈ, ఈసీఈ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుకుమార్ తెలిపారు. చంద్రగిరి (అగరాల వద్ద గల) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పాలిసెట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ కాకుండా మిగిలివున్న ఈఈఈ, ఈసిఈ సీట్ల భర్తీకి అక్టోబర్ 3న స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పాలిసెట్ అర్హత సాధించి కౌన్సిలింగ్‌లో సీటు రాని విద్యార్థులు, అదేవిధంగా పదవ తరగతి ఉత్తీర్ణులై ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసిఈ) కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 30లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 9502601571,8019729162 మొబైల్ నంబర్లకు కాల్ చేసి సంప్రదించాలన్నారు.

## కడురు వంతెన దుస్థితిపై అధికారులు నిర్లక్ష్యపు మౌనం

మరమ్మతులకు స్వచ్ఛందంగా కదిలిన కడురు యువత

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని అడుగడుగునా గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా మారి తరచూ ప్రమాదాలకు కారణమవుతున్న కడురు ఏరుపై గల వంతెన మరమ్మత్తులకు కడురు హరిజనవాడ యువకులు స్పందించారు. ఈ వంతెన మరమ్మతులకు ఆర్‌అండ్‌బి అధికారులు నిర్లక్ష్యంతో మౌనం దాలచడంతో యువకులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేయి చేయి కలిపారు. గుంతలను పూడ్చివేసి ప్రజలకు నరకపు కష్టాల నుంచి విముక్తి కల్పించారు. యువకుల సేవా దృక్పథంపై వాహనచోదకులు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో హేమోదర్, వినయ్, శేఖర్, సాగర్, ప్రవీణ్, జీవన్, తులసి, మహేష్, యువతలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3న కెఇసిలో పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

కుప్పంరూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో అక్టోబర్ 3న పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషను నిర్వహిస్తున్నట్లుప్రిన్సి పాల్ డా॥ సుధాకర్‌బాబు తెలిపారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థులు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సిఎస్‌ఇ, ఇసిఇ, ట్రిపుల్ ఇ, మెకానికల్ డిప్లమో కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. వివరాలకు 9542423396నెంబరును సంప్రదించాలని కోరారు.

## ఉపాధ్యాయురాలితో అసభ్య ప్రవర్తన..

వాహనం నుంచి దూకేసిన వైనం

శాంతిపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పాఠశాలకు వెళ్లేందుకు ఓ ద్విచక్రవాహనదారుడ్ని ఉపాధ్యాయురాలు లిఫ్ట్ అడగ్గా అతను మార్గమధ ్యంలో అసభ్యంగా ప్రవర్తించడంతో ఆ ఉపాధ్యాయురాలు టువీలర్ నుంచి దూకేసి తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా.. పలమనేరుకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు రామకుప్పం కస్తూరిబా గురుకులంలో పనిచేస్తోంది. బుధవారం పలమనేరు నుంచి వచ్చి బదుగుమాకులపల్లి వారపుసంత వద్ద బస్సు దిగింది. అక్కడి నుంచి దండికుప్పం మార్గంలో పాఠశాలకు వెళ్లేందుకు ఓ వ్యక్తిని లిఫ్ట్ అడిగి అతని ద్విచక్రవాహనంలో బయలుదేరగా మార్గమధ్యంలో అతని చెడు ప్రవర్తన కారణంగా రామాపురం వద్ద ఆ ఉపాధ్యాయురాలు వాహనం నుంచి దూకేసినట్లు సమాచారం.

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు గురువారం రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బంగారుపాళ్యం మండలం తిమ్మోజిపల్లెకు చెందిన సాయా విఘ్నేష్ అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొతా ్న్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ టి.సుబ్రమణ్యంరెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో ఎంపీ సీఎం.రమేష్

కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు సీఎం.రమేష్ గురువారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆల య దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపు ఇన్స్‌పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ధ్యాన బ్రహ్మోత్సవాలు

తవణంపల్లె, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండ-చిత్తూరు రహదారిలోని సిద్దంపల్లె వద్ద వెలసిన శ్రీవిఘ్నేశ్వర పిరమిడ్ శక్తి క్షేత్రం నందు ఈనెల 18 నుండి ప్రారంభమైన ధ్యాన బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ముగిసినట్లు చిత్తూరు జిల్లా పిరమిడ్ సొసైటీ మరియు గ్లోబల్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.గోపాలకృష్ణమూర్తి తెలిపారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్‌లచే ఈనెల 18 నుండి 28 వరకు ప్రవచనాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది ధ్యానులు పాల్గొని ఆత్మజ్ఞానాన్ని పొందినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆఖరి రోజున సీనియర్ పిరమిడ్ మాస్టర్ బ్రాహ్మణ రత్న మారం శివ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించినట్లు గోపాల కృష్ణమూర్తి, కన్వీనర్ రాధికా గోపాలకృష్ణమూర్తిలు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



తెదేపా అధినేత చంద్రబాబునాయుడు త్వరగా జైలునుంచి విడుదల కావాలని కోరుతూ గురువారం ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ టిడిపి అధ ్యక్షుడు రాజ్‌కుమార్ అధ్వర్యంలో మోడల్ కాలనీ లోని శ్రీ మహాప్రత్యంగిరా దేవి ఆలయంలో తెదేపా నేతలు ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని ఆయనకు త్వరగా బెయిల్ రావాలని ఆకా ంక్షించారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి తపించే చంద్రబాబునాయుడును వైకాపా ప్రభుత్వం కుట్రతోనే అరెస్ట్ చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెన్నంటే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తెదేపాకు పట్టం కట్టడం ఖాయమన్నారు. మరలా చంద్రబాబు సిఎం అవుతారన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు సత్యేంద్రశేఖర్,కన్నన్, డా॥ వెంకటేష్, ఆర్ముగం, డికెపల్లి మణి, వేలు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా వినాయక నిమజ్జనం

చౌడేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



పట్టణంలోని భజంత్రీ కాలనీలోని వినాయకుని విగ్రహ నిమజ్జనాన్ని కోలాహలంగా నిర్వహించారు. గత వారం రోజులుగా పూజలందుకొన్న బొజ్జగణపయ్యను పట్టణంలో ఊరేగించారు. బళ్ళారి డ్రమ్ములు, డిజె పాటలతోపాటు బాణాసంచా పేల్చుకొంటూ యువత కేరింతలు కొట్టారు. బజారువీధి, గాంధీవీధి, బస్టాండుల నుంచి ఎంపిడిఓ కార్యాలయం మీదుగా చిట్రెడ్డిపల్లి పెద్ద చెరువులో విగ్రహ నిమజ్జమంగావించారు.



## షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం పూజలు

చౌడేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకుడు పృద్వీనవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి అలంకరణ, ధూపం వంటి కార్యక్రమాలతోపాటు సాయంత్రం కాగడా హారతిగావించారు. ఉభయదారులచే ఉచిత తీర్థ ప్రసాదాలందించారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

- పిఇఎస్ వైద్యకళాశాల డీన్ డా॥ కృష్ణారావు

కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



విద్యార్థులు ర్యాగింగ్ లాంటి దుశ్చర్య లకు దూరంగా ఉండాలని పిఇఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్. ఆర్. కృష్ణారావు సూచించారు. గురువారం పిఇఎస్‌లో యాంటీ ర్యాగింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2023- 24 విద్యాసంవత్సరంకు గాను అడ్మిష న్లు తీసుకున్న నూతన వైద్య విద్యార్థు లకు త్వరలో తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ సమయంలో సీనియర్లు వారిపట్ల సోదరసోదరీభావంతో మెలగాలే కానీ ర్యాగింగ్ పేరిట వారిని ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తు పాడు చేసుకోరాదని సూచించారు. పిఇఎస్ వైద్య కళాశాల ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ అని పేర్కొన్నారు. ఇకపై కూడా అలాగే ఉంటుందని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తమ లక్ష్యాల దిశగా పయనించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య, వైస్ ప్రిన్సిపాల్ డా॥ రా ్యలీ సుబ్బారావు, గుడుపల్లె ఎస్సై లక్ష్మీకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సూళ్లూరుపేటలో టిడిపి నిరాహార దీక్షలు

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు గురువారం కొనసాగాయి. పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో హాజరైన కార్యకర్తలతో దీక్షలు కొనసాగించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసుకు సంబంధించి త్వరలోనే విముక్తి లభిస్తుందని, ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. వైసీపీ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తూ వ్యక్తిగతంగా చంద్రబాబునాయుడు కుటుంబాన్ని టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. లోకేష్‌ను నిరాధారమైన రింగ్‌రోడ్డు కేసులో నిందితుడిగా చేర్చడం జగన్‌మోహన్‌రెడ్డి ఆరాచకానికి నిదర్శనమన్నారు. చంద్రబాబునాయుడు విడుదలయ్యే వరకు దీక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పిట్ల సుబ్రహ్మణ్యం, బొమ్మన్ పళణి, సుదర్శన మొదలియార్, ఆకుతోట రమేష్, మాధవనాయుడు, బుద్ధి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తడ ప్రాంతంలో మూడురోజులుగా భారీవర్షాలు

- అక్కడక్కడా మొదలైన వ్యవసాయం పనులు

తడ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



తడ మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో గత మూడురోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉరుములు మెరుపులతో పల్లెజనం భయపడుతున్నారు. ఈ వర్షం వల్ల రైతులకు ఎంతో మేలయిందని చెప్తున్నారు. మండలంలోని పలుచోట్ల వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. దుక్కి దున్నుకోవడంతో పాటు వరినార్లు పోసుకోవడం ప్రారంభించారు. వర్షం మరింత పెరిగితే పంట కాలువలకు వాటి ద్వారా చెరువులకు కూడా కావాల్సినంత నీరు చేరుతుందని ఆశిస్తున్నారు. అయితే మండలంలో ఇప్పటికీ వ్యవసాయ శాఖ ద్వారా ఎటువంటి సూచనలు అందడం లేదని, ప్రభుత్వం కనీసం సబ్సిడీ వరి విత్తనాలు కూడా పంపిణీ చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువమంది రైతులు దూరంగా ఉన్న నాయుడుపేట, శ్రీకాళహస్తి తదితర ప్రాంతాలకు వెళ్లి వరి విత్తనాలు కొనుగోలు చేసి వ్యయప్రయాసలకోర్చి తీసుకొస్తున్నట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీ వరి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు వరినాట్లకు ముందే సబ్సిడీ రుణాలు అందజేయాలని పలువురు కోరుతున్నారు.

## ఉపాధ్యాయులకు చీకటి రోజు

కోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మాకొద్దు బాబోయ్ అంటున్నప్పటికీ తాను అకున్నదే అమలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధమైపోయిందని, జిపిఎస్ వద్దంటూ నెత్తీ నోరూ కొట్టుకున్నా ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని కోట మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మూల మనోహర్ అన్నారు. ఆయన గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ రద్దు అంటూ నమ్మించి మా గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. 3.5 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా రాష్ట్ర శాసనసభ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని విమర్శించారు. జిపిఎస్ అనేది గోల్‌మాల్ పథకమని, అది ఉద్యోగుల పాలిట శాపం కానున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ అనే ముల్లును ఏరిపారేస్తారనుకుంటే జిపిఎస్ అనే గునపంతో గుండెల్లో పొడిచారని, రానున్న ఎన్నికల్లో ఉదోనయగ ఉపాధ్యాయ కుటుంబాలు ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## అరకొరా వర్షాలు.. ఎండుతున్న వరిచేలు

కోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ఆరుగాలం కష్టపడి పిడికెడు గింజలు పండించుకోవడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వేసిన వరిపంట వర్షాభావంతో ఎండిపోతోంది. కోట మండలంలోని కొండుగుంట, కేశవరం, మద్దాలి, రాఘవాపురం, రామాపురం, చిట్టేడు, చంద్రశేఖరపురం, చెందోడు, గూడలి తదితర గ్రామాల్లో వరిపంటను రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు పెద్దగా కురవకపోవడంతో చెరువులు సైతం పూర్తిస్థాయిలు నిండలేదు. కాస్తోకూస్తో నీరు చేరినా చెరువుల నుంచి రైతులు బోర్ల సహాయంతో పంటను కాపాడుకుంటూ వస్తున్నారు. వర్షాధారంగా వేసిన పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో తెలుగుగంగ నీళ్ల వదలకపోవడంతో పంటలు ఈ సారి చేతికొచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. నాట్లు దశ నుంచి నీటితడులు లేకపోవడంతో ఇంజన్లతో పంట కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు గుర్తు చేస్తున్నారు. కళ్ల ముందే పంట ఎండిపోతుండటంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది పరిస్థితి చూస్తుంటే కరవు తప్పదేమో అనిపిస్తోంది. వర్షం పడినా పదును సరిపోవడం లేదు. ఇంజన్లు పెడదామన్నా గుంటల్లో నీరు ఉండటం లేదని రైతులు వాపోతున్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును వైసీపీ నేతలు కూడా ఖండిస్తున్నారు



- మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

మాజీ సీఎం చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారని కొందరు వైసీపీ వారు కూడా విమర్శిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదన్నారు. బోగస్ కేసులు పెట్టారన్నారు. చంద్రబాబునాయుడు కేసుల నుండి కడిగిన ముత్యంలా బయట పడతారన్నారు. రాజకీయంగా చంద్రబాబునాయుడిని ఎదుర్కోలేకనే సీఎం జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టినట్లు తెలిపారు. మైనార్టీ సంఘం నాయకులు, జనసేన నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పి.రాజేశ్వరరావు, నాయకులు కె.వి.కె.ప్రసాద్‌నాయుడు, సత్యనారాయణ, పప్పు చంద్రమౌళిరెడ్డి, గంగాధర్, చెంగారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందమాల భక్తులకు అన్నదానం

పుత్తూరురూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:



పుత్తూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం పంచాయతీ గొల్లపల్లి గ్రామంవద్ద(తిరుపతి-చెన్నై) జాతీ య రహదారి తమిళనాడు నుంచితిరుమలకు నడిచి వెళుతున్న గోవిందమాలభక్తులకు గ్రామ సర్పంచ్ విరిత దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిసంవత్సరం తిరుమలలో జరిగే బ్రహ్మోత్సవాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో నూతనంగా వేదాశీర్వచనం, కుంకుమార్చన ఆర్జిత సేవలు

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో నూతనంగా వేదాశీర్వచనం, కుంకుమార్చన ఆర్జిత సేవలను టిటిడి ప్రవేశపెట్టింది. వేదాశిర్వచనం సేవ ప్రతి రోజూ ఉంటుంది. రూ. 500 చెల్లించి ఈ సేవాటికెట్‌ను బుక్ చేసుకునే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె బహుమానంగా అందజేస్తారు. శ్రీ పుండరీకవల్లి అమ్మవారికి ప్రతి శుక్రవారం కుంకుమార్చన సేవ నిర్వహిస్తారు. ఒక్కో సేవాటికెట్‌కు రూ. 250 చెల్లించి భక్తులు బుక్ చేసుకోవచ్చు.

## మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భానుప్రకాష్‌ను అరెస్టు చేయాలి

పుత్తూరురూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:



మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్‌ను అరెస్టుచేయాలని ఎంపీపీ మునివేలు డిమాండ్ చేశారు. పుత్తూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో తిరుపతి-అరక్కోణం రోడ్డులో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగరిలో చంద్రబాబును అరెస్టును నిరసిస్తూ చేపడుతున్న రిలే నిరాహారదీక్షలసందర్భంగా మంత్రి రోజాను దూషించారన్నారు. ఈ మేరకు సీఐ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పుత్తూరు మార్కెట్ యార్డు చైర్మన్‌భాస్కర్‌యాదవ్, సర్పంచ్‌లు గోవింద స్వామి, మురళి, వైసీపీ నాయకులు సుదర్శన్, మస్తాన్, సుబ్రహ్మణ్యం, నరసింహులు పాల్గొన్నారు.

## తిరుపతిలో మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించిన రాయలసీమ రంగస్థలి

చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మానవత్వాన్ని ప్రబోధించిన మహాకవి పద్మ భూషణ్ గుర్రం జాషువా అని, రాయలసీమ రంగస్థల చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనానికి అడ్డుకట్ట వేసి, మానవత్వాన్ని ప్రబోధించిన మహాకవి గుర్రం జాషువా అన్నారు. కులమతాలు కాదని, మనషుల్లో మానవీయ విలువలు పెరగాలని, ఎన్నో కవితలు కథలు నవలలు రచించి, ప్రజాధరణ పొందిన కవిగా కీర్తిగాంచారని తెలిపారు. ఆయన రచించిన గబ్బిలం, సాహిత్య సంపుటి జనజీవన ప్రవంతికి ఒక నీతి ఆదర్శాన్ని అందించిందన్నారు. తిరుపతిలో ఆయనను ఏనుగుపై ఊరేగించి కవి కోకిల బిరుదల ప్రధానం చేశారని గుర్తు చేశారు. ఆయన రచించిన సత్య హరిచంద్ర నాటకంలోని పద్యాలు నేటికీ నిరంతరం కళాకారులు ఆలపిస్తుంటారని చెప్పారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వం ద్వారా రావు బహదూర్ బిరుదును అందుకున్న ఆయన, చిరస్మరణీయుడు అన్నారు. ఆయనకు పుష్పాంజలి అర్పించిన వారిలో, కెఎస్‌రాజా, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, విజయ్ కుమార్, సిద్దేంద్ర శర్మ, జిఎన్ కోటిశ్వరరావు, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి కొండె చెంగారెడ్డి సంభోలహరి కళాకారులు ఉన్నారు.



## ఈఈ వాసు రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

చంద్రగిరి సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ పురోభివృద్దికి సహకరించాలని ఈఈ వాసు రెడ్డి కోరారు. స్థానిక రెవెన్యూ కలెక్షన్ సెంటర్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించని పక్షంలో విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ వారి సూచనల మేరకు సంబంధిత సిబ్బంది వేతనాల నుండి అపరాధ రుసుము వసూలు చేసి వినియోగదారుడికి చెల్లించబడుతుందన్నారు. అదేవిధంగా ఎక్కడైనా లో ఓల్టేజ్ సమస్య వున్నట్లయితే అక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు ఎక్కడైనా వేలాడుతున్నట్లయితే అధనపు విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం ఆరేపల్లి రంగంపేట, తొండవాడ, చంద్రగిరిలో రీడింగ్‌లను తనిఖీ చేశారు.డిఈఈ శేషాద్రి, ఏఈలు నాగరాజు, హరిప్రసాద్, రజనీకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరెస్టుతో లబ్ది కోసం అధికార పార్టీ తహతహ:సుధీర్‌రెడ్డి



తొట్టంబేడు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుతో అధికార పార్టీ, పాలకులు లబ్దిపొందుటకు ప్రయత్నిస్తున్నారని అయితే వారి ఎత్తుగడలను చిత్తు చేయటానికి దేశం కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నియోజకవర్గానికి ఈశాన్యంలోని పెద్దకన్నలి నుంచి శ్రీకారం చుట్టారు.ప్రతి ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇక్కడ నుంచి ఆందోళన చేయటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో గురువారం చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా కార్య క్రమాలను చేపట్టారు. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పర్యవేక్షణలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్టు చేస్తే తెలుగుదేశం పార్టీ నిర్వీర్యమౌతుందని కలలు కంటున్నారని వారి కలలు కల్లలే అన్నారు. ప్రజాస్వామ్యబద్దంగా పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీని జజైలులో బంధించి పబ్బం గడుపుకోవాలనుకునే వైకాపా నాయకులకు బుద్ది చెప్పె రోజు దగ్గర్లోనే ఉందని సుధీర్‌రెడ్డి అన్నారు.

**నియోజకవర్గం అభివృద్ధి మాటేమిటి?**

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు విస్మరించారని తాను అధికారంలోకి వస్తే బంగారు మయం చేస్తామని 2019 ఎన్నికల్లో ప్రచారం చేసిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారం చేపట్టిన తరువాత తాను పాదయాత్ర చేసిన మన్నవరం గురించి మరచిపోయారన్నారు.ఎస్ఎస్‌కెనాల్ గాలికి వదలిపెట్టారన్నారు. ప్రజలు అత్యధిక ఓట్ల మెజారిటితో గెలుపొందిన ఆయన శాసనసభలో తన నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించాల్సి మాని వెకిలిగా చంద్రబాబునాయుడును విమర్శించటం బాలకృష్ణ మతి స్థిమితం బాగా లేదని సిఎం మెప్పు కోసం ప్రయత్నించటం శోచనీయం అన్నారు. ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మునిరాజానాయుడు, వెంకట సుబ్బయ్య, భాస్కర్ నాయుడు చంద్రారెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,గుర్రప్ప,రత్నయ్య,వెంకటసుబ్బయ్య, చెంచయ్య నాయుడు, రవీంద్రనాథ్‌రెడ్డి, వెంకటయ్య, బాలాజి,దినేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమిళం, కన్నడ, హిందీలోనూ ముద్రించే ఆలోచన

### టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి


తిరుమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి : సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత పెద్ద ఎత్తున నిర్వహించడంలో భాగంగా భగవద్గీతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రాయించి పుస్తకాలుగా ముద్రించి తెలుగు రాష్ట్రాల్లో కోటి మందికి పంపిణీ చేస్తామరి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రకటించారు. తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా భగవద్గీతను ముద్రించి ఆయా రాష్ట్రాల్లో విద్యార్థులకు అందించే ఆలోచన చేస్తామని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల అచంచల భక్తి విశ్వాసం, దాన గుణం ఉన్న శేఖర్ రెడ్డిని స్వామి అనుగ్రహం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశంతో ఎల్ఎసి ఛైర్మన్‌గా నియమించామన్నారు. చెన్నై స్థానిక సలహా మండలి ఛైర్మన్ ఏజే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చెన్నైలోని శ్రీవారి ఆలయం, పరిసరాలు ప్రస్తుతం 5.5 గ్రౌండ్ల స్థలంలో ఉన్నట్లు చెప్పారు. ఆలయాన్ని విస్తరించడానికి ఆలయాన్ని ఆనుకుని ఉన్న 3.5 గ్రౌండ్ల స్థలాన్ని కొనుగోలు చేశామని, మరో 1.5 గ్రౌండ్ల స్థలం కనుగోలు కోసం ఇప్పటి వరకూ రూ. 19 కోట్లు విరాళం వచ్చిందని తెలిపారు. మిగిలిన మొత్తం దాతల నుండి సమీకరించడానికి భూధానం పథకం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. చెన్నైలోని రాయపేటలో 1.5ఎకరాల స్థలంలో పేదలు ఉచితంగా వివాహాలు చేసుకోవడానికి కల్యాణ మండపం పనులకు త్వరలో భూమి పూజ చేయనున్నామన్నారు. కన్యా కుమారి, తిరుచ్చి, మదురై, కోయంబత్తూరులో శ్రీవారి కళ్యాణోత్సవాలు నిర్వహిస్తామన్నారు. వేలూరు లోని శ్రీ వారి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. టిటిడి బోర్డు సభ్యులు డాక్టర్ శంకర్, మాజీ బోర్డు సభ్యులు కుమారగురు, డిప్యూటీ ఈవో విజయకుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీ వారి ఆలయం వద్దకు చేరుకున్న భూమన కరుణాకర్ రెడ్డికి పలువురు ప్రముఖులు, అర్చకులు, అధికారులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం కరుణాకర్ రెడ్డి ఆలయ విస్తరణకు అవసరమయ్యే స్థలాన్ని పరిశీలించారు. ఆ తరువాత పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

- రూ.కోటి విరాళం..

చెన్నైలోని శ్రీ వారి ఆలయ విస్తరణకు అవసరమైన భూమి కొనుగోలు కోసం ట్రూ వ్యాల్యూ హోమ్ సంస్థ తరపున వారి ప్రతినిధి రవిచంద్రన్ కోటి రూపాయిల చెక్కును టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డికి అందజేసారు.

## ప్రపంచ కప్ టోర్నీలో భారత్ విజయావకాశాలు

### శ్రీ వారి సేవలో గౌతమ్ గంభీర్



తిరుమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి : టీమిండియా మాజీ క్రికెటర్, బిజేపి ఎంపి గౌతమ్ గంభీర్ గురువారం ఉదయం తిరుమలకు వచ్చారు. తిరుమల శ్రీవారిని దర్శించుకుని సుప్రభాత సేవలో సతీసమేతంగా పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసారు. పలువురు క్రికెట్ అభిమానులు గంభీర్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు. శ్రీ వారి దర్శనం అద్భుతంగా జరిగిందన్నారు గంభీర్. వచ్చే నెలలోప్రారంభం కానున్న క్రికెట్ ప్రపంచ కప్ టోర్నీలో విజయం సాధించేందుకు భారత్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.140 కోట్ల మంది భారతీయుల ప్రార్థనలతో వరల్డ్ కప్‌ను భారత్ కచ్చితంగా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. భారత వేదికగా వచ్చే నెల 5 నుంచి వన్డే వరల్డ్ కప్ ప్రారంభంకానుంది.అహ్మదాబాద్ వేదికగాతొలిమ్యాచ్‌లోఇంగ్లండ్-న్యూజిలాండ్ జట్టు తలపడనున్నాయి.

## గంగమ్మ చెంతకు నెమలిపింఛ వినాయకుడు

### -1116 కేజీల లడ్డూ భక్తులకు ఉచితంగా పంపిణీ



తిరుపతిరూరల్, సెప్టెంబర్28 ప్రభాతవార్త: వినాయక పర్వదినాన్ని పురస్కరించుకుని తుమ్మల గుంటలో ఏర్పాటు చేసిన నెమలి ఫించ వినాయకుడు గురువారం గంగమ్మ చెంతకు చేరారు. నెమలి ఫించ వినాయకుడు 11రోజుల పాటు పూజించి, ఫైర్ ఇంజన్స్ సాయంతో మట్టి వినాయకుణి కరిగించారు. 30అడుగులు ఎత్తు, 15అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన భారీ నెమలి ఫింఛ నినాయకుని నిమజ్జనానికి తిరుపతి నుండి రెండు ఫైర్ ఇంజన్స్ సహాయంతో కరిగించారు. వినాయకుని నెపధ్యంగా ఉంచిన 1116కేజీల లడ్డుతో పాటు ప్రతిమకు అమర్చిన నెమలి పింఛను బాల వినాయక కమిటీ చెర్మైన్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులకు పంచి పెట్టారు

యువతను ఆకట్టుకున్న ఉట్లోత్సవం:

నెమలి పింఛ వినాయకుని నిమజ్జనంలో భాగంగా గురువారం జరిగిన ఉట్లోత్సవం యువత ఆకట్టుకుంది. వినాయకుని మండపం ముందు ఉట్టికొట్టిన కుర్రాళ్ళు సందడి చేసారు. అలాగే చివరిరోజున నెమలి పింఛ వినాయకుని దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు అందించారు.

## నేడు ఐదవ విడత వైఎస్ఆర్ వాహన మిత్ర కార్యక్రమం



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త వైఎస్ఆర్ వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఐదవ ఏడాది లాంఛనంగా ప్రారంభించి అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో సెప్టెంబర్ 29వ తేది ముఖ్యమంత్రి జమచేయనున్నారని జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి గురువారం తెలిపారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సొంత వాహనం కలిగిన ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్లకు ఇన్సూరెన్స్ ఫిట్ నెస్ వాహనమిత్ర పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజే స్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హులందరికీ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టామ న్నారు. 2023-24 సంవత్సరంకు సంబంధించి జిల్లాలో 11396 మంది అర్హులకు రూ. 113960000ల లబ్ధి చేకూరనున్నదని, జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు.



తిరుపతిలో చంద్రన్న అక్రమ అరెస్టుపై రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు జి.నరసింహయాదవ్, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తదితరులు. ప్రభాతవార్త, తిరుపతి

## కాణిపాకంలో నేడు (శుక్రవారం)

### పగలు : అభిషేకం -రాత్రి : రావణబ్రహ్మ వాహనసేవ

ఉభయదారులు : పుణ్యసముద్రం, లక్ష్మాంబపురం, సంతపల్లె, ద్వారకాపురం, కురప్పల్లె, సిద్దంపల్లె, ముద్దురామాపురం గ్రామస్థులు.

స్థానిక ఆస్థాన మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీకోదండరామ భజనమండలి, మాధవరం, 11 నుండి 12 గంటల వరకు ఎం.పూర్ణా హుకల్ తిరుపతి వారిచే ధార్మికోపాన్యాసము 12 గంటల నుండి 2 గంటల వరకు ఎన్.సుమతి భాగవతారిణి, తిరుపతి వారిచే హరికథ, మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు మునిరాజ, తిరుపతి, సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు ముకేష్ ఖన్నా, పీలేరు, 4 గంటల నుండి 5 గంటల వరకు ఇ.ప్రసాదరావు, కర్నూలు,5 గంటల నుండి 6 గంటల వరకు బి.రఘునాథ్ తిరుపతి వారిచే భర్తృగీతాలు, 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీలక్ష్మి భరతనాట్య కళావేదిక,చిత్తూరు వారిచే భరతనాట్యం, 7 గంటల నుండి 8 గంటల వరకు బద్రీ సాంస్కృతిక వారధి, భద్రాచలం వారిచే కూచిపూడి, 8 నుండి 9 గంటల వరకు ఆషా నాట్య సంగీత కళా నిలయం శ్రీకాళహస్తి వారిచే కూచిపూడి నాట్యం, 10 గంటల నుండి 11 గంటల వరకు బి.లావణ్య, శ్రీకాళహస్తి వారిచే కూచిపూడి, 11 నుండి 12 గంటల వరకు కె.రవికుమార్ సిఐ పల్లె వారిచే కీచకవధ పౌరాణికనాటక ప్రదర్శన, గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి పలు బృందాలచే కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.

## ఘనంగా ఆచార్య ఉత్సవం

కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఆచార్య ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 18 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కంకణదారుడైన ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు కంకణ విసర్జన చేసిన అనంతరం వారికి ఆలయంలో ఆచార్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్, ఈఓ దంపతులను ఆలయంలో అర్చకులు పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆలయంనుండి ఛైర్మన్ మోహన్‌రెడ్డి దంపతులను దేవస్థానం అతిథిగృహం వరకు, ఈఓను కార్యాలయం వరకు మంగళవాయిద్యాలతో తీసుకువెళ్ళి వదిలి పెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వేద విద్వత్ సదస్సు



కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: కాణి పాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థాన ంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం వేద విద్వత్ సదస్సును ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో ఈసదస్సును నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగిం పు సందర్భంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ అలంకార మండపంలో ఈసదస్సును నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల నుండి వచ్చిన 40 మంది వేదపండితులచే నాలుగు వేదాలను పఠనం గావించారు. అనం తరం వీరిని ఘనంగా సత్కరించారు. ఈసదస్సు జరిగిన వేదపారాయణంతో కాణిపాకం ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, ఆలయ వేదపండితులు పాల్గొనా న్నరు.

## నిత్యాన్నదానంకు నాలుగు టన్నుల కూరగాయలు విరాళం



కాణిపాకం,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతునన్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంకు దాతలు గురువారం నాలుగు టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు.స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం కర్నాటక రాష్ట్రం చింతామనికి చ చెందిన సోమశేఖర్, గంగాధర్ అనే దాతలు నాలుగు టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. వీటిని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ రంగస్వామిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదారం ప్రకారం స్వామివారి దర్శనానంతరం తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## కాణిపాకం ఆలయానికి వెండి తట్ట విరాళం



కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారికి ఓ భక్తుడు గురువారం వెండి తట్టను విరాళంగా అందజేశారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంకు చెందిన శాంతాచారి అనే భక్తుడు సుమారు 85 వేల రూపాయలు వెచ్చించి కిలో వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన తట్టను విరాళంగా అందజేశారు. ఈతట్టను దాతలు ఆలయ సూపరెండెంట్ కోదండపాణికి అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించిన స్వాతికి ఘన సన్మానం

### వీడ్కోలు తెలిపిన జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి



తిరుపతి క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : 2018 బ్యాచ్ ఎస్ఐగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో నియామకమై, విధులు నిర్వహిస్తూనే ఆశయ సాధనకు విశేష కృషి చేసి కఠోర శ్రమతో ఇటీవల గ్రూప్ 1 ఉద్యోగ నియామ కాలలో రాష్ట్రంలో 8వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని ఎస్ఐ స్వాతి సాధించారు. గురువారం తిరుపతి జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి తన కార్యాలయంలో తిరుపతి జిల్లా పోలీస్ యూనిట్ నుండి ఎస్ఐగా స్వాతిని రిలీవ్ చేస్తూ, ఆమెకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ తరపున ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి స్వాతిని ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతి పోలీస్ శాఖ నుండి ఎస్ఐగా పనిచేస్తూ పట్టుదల విశేష కృషితో కష్టపడి చదివి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించడం చాలా సంతోషకరం అన్నారు. సాధారణంగా పోలీసు అధికారులు గానీ సిబ్బంది గానీ పోలీస్ ట్రైనింగ్ తర్వాత చాలా మంది తన ఆశయాన్ని క్రమంగా మార్చిపోతూ పట్టుదల సడలిస్తారు. కానీ స్వాతి తన లక్ష్యం వైపు కఠోర శ్రమ చేసి ఇటీవల ఏపీపీఎస్సీ చేపట్టిన గ్రూప్ 1 రిక్రూట్మెంట్‌లో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించడం మనందరికీ స్ఫూర్తిదాయకమ న్నారు. ప్రజా పరిపాలన విభాగంలో భాగమైన మీరు ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని అన్నారు. పోలీస్ శాఖలో బాగా చదువుకుని ఉన్న చాలా మంది స్వాతిని స్ఫూర్తిగా తీసుకుని మీ నైపుణ్యాలకు పదును పెట్టి ప్రతి అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని, మీ ఆశయ సాధనే లక్ష్యంగా పయనించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆమె విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులకు, తన తోటి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వాతి మాట్లాడుతూ 2018 నుండి తిరుపతి జిల్లాలో ఎస్ఐగా పనిచేస్తున్నానని ఈ జిల్లా పోలీసు విభాగం నా పుట్టి నిల్లుతో సమానమని ఉద్వేగమయ్యారు. ఇన్ని రోజులు పోలీస్ యూని ఫామ్ వేసుకుని ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. రేపటి నుండి పోలీస్ యూనిఫాం వేసుకోలేనని తెలిసి ఒక వైపు బాధగా ఉన్నా, మరో వైపు నా లక్ష్యాన్ని సాధించినందుకు సంతోషకరంగా ఉందన్నారు. పోలీస్ శాఖలో తిరుపతి జిల్లా తరపున మీరు నాకు సన్మానం చేయడం చాలా సంతోషదాయకం అని భావోద్వేగమయ్యారు. ఈ సన్మాన కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు పరిపాలన కులశేఖర్ శాంతి భద్రత విమల కుమారి, నేర విభాగం డిఎస్పిలు గిరిధర ఎస్బి సురేంద్ర రెడ్డి, తిరుపతి ఏవో కిషోర్ కుమార్ ఎస్బి సిఐలు శ్రీనివాసులు, రామకృష్ణ ఆచారి, ఎంటిఓ రెడ్డప్ప రెడ్డి, ఎస్బి ఎస్సైలు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సమీక్షలు

తిరుపతి (క్రీడా), సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి, వైఎస్ఆర్‌సిపి తిరుపతి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. శుక్ర, శని వారాలలో తిరుపతి జిల్లా పరిధిలోని నియోజకవర్గాల సమీక్ష సమావేశాలను ఫార్చ్యూన్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించనున్నారు. శుక్రవారం తిరుపతి జిల్లాలోని ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పరిశీలకులతో విడివిడిగా సమావేశం కానున్నారు. అనంతరం శనివారం జిల్లా పరిధిలోని నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. నియోజకవర్గాల సమీక్షా సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొంటారు. దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బాధ్యతలు చేపట్టిన విజయసాయిరెడ్డి ఇప్పటికే బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల సమీక్ష సమావేశాలు పూర్తి చేసిన విషయం తెలిసిందే.


## భవ్యశ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించిన

### మాజీ ఎంపి జ్ఞానేంద్రరెడ్డి, వైసీపీ నాయకులు నూకతోటి రాజేష్



పుత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : అనుమానాస్పదంగా మృతి చెందిన భవ్యశ్రీ కుటుంబ సభ్యు లను గురువారం మాజీ ఎంపి, ప్రభుత్వ సలహాదారులు మహాస ముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు నూకతోటి రాజేష్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పెనుమూరు మండలం పెద్ద కావూరువారిపల్లె పంచాయతీ పరిధిలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన భవ్యశ్రీ అనుమా నాస్పదంగా మృతిచెందిన సంఘటన తెలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవ్యశ్రీ కుటుంబ సభ్యులను ఆదుకోవడంతో పాటు వారికి పక్కా గృహం మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహాస ముద్రం హేమలత సురేష్‌రెడ్డి, జడ్పీటిసి దొరస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తి నాయుడు, వైఎస్ ఎంపిపి కోదండన్, మండల బలిజ సంఘం అధ్యక్షులు సుధాకర్, కుర్ర వీరఘవులు, దేవరాజులరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తూర్పుపల్లె సర్పంచ్ కోదండ తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ సేవలు మరువలేనివి : శ్రీనివాసులు



రేణిగుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు డా.ఎం.ఎస్.స్వామినాథన్ మృతి పట్ల కరకంబాడి లోని రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సిబ్బంది గురువారం ఘనంగా నివాళు లర్పించారు. కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎం.ఎస్.స్వామినాథన్ మన దేశం ఆహార స్వయం సమృద్ధి సాధించడానికి హరిత విప్లవంలో ప్రధాన పాత్ర పోషించారని, ఒకప్పుడు దేశ జనాభాకు సరిపడ ఆహారం అందించలేక పక్క దేశాల నుంచి ఆహార ధాన్యాన్ని దిగిమతి చేసుకునే మన దేశం ఆయన కృషి వలన ప్రస్తుతం పక్క దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందన్నారు. కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

## పెండ్లిమండపం రాహుకేతు గణపతి నిమజ్జనం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : పట్టణంలోని పెండ్లిమండపం వద్ద ఏర్పాటు చేసిన రాహుకేతు గణపతి గురువారం నిమజ్జనం కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. జైభోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనం సాగింది. పెండ్లిమండం నుంచి బజారువీధి, తేరువీధి,నెహ్రూవీధులగుండా గ్రామోత్సవాన్ని నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. కార్యక్రమంలో పెండ్లిమండపం గణేష్ నిమజ్జనం యువత పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణాలకు నీటి కష్టాలు



సత్యవేడు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : పేదవాడి స్వంత ఇంటి కల నిజం చేయాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలు నిర్మాణ దశకే పరిమిత మయ్యాయి. మండలంలోని సత్యవేడు మేజర్ పంచాయితీ, ఎన్ఆర్ అగ్రహారం, కాళమనాయుడు పేటలోని లబ్ధిదారులకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ప్రభుత్వ ఇంటి పట్టాలను కేటాయించి, జగనన్న కాలనీ ఇంటి నిర్మాణాలను చేపట్టారు. అయితే ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా ఇక్కడి నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇళ్ళ నిర్మాణాలకు నీటి కొరత ఏర్పడటంతో అసంపూర్తిగా ఆగిపోయినట్లు తెలుస్తుంది. సంబంధిత అధికారులు, పాలకులు జగనన్న ఇంటి నిర్మాణాలపై సరైన స్థాయిలో దృష్టి సారించినట్లు కనపడటం లేదు. పేదవాడి స్వంత ఇంటి కల, మొండి గోడలు, పునాదులుకే పరిమితమై కలగానే మిగిలిపోతున్న పరిస్థితి ఉంది. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ చూపి ఇక్కడ అసంపూర్తిగా ఆగిపోయిన జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణాలను సమస్యలను పరిష్కరించి పేదవాడి స్వంత ఇంటి కలను సాకారం చేయాల్సి అవసరం ఉంది.

## తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో కొండను ఢీకొట్టిన బస్సు

తిరుమల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి : తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో గురువారం ఉదయం పెనుప్రమాదం తప్పింది. 4వ కిలో మీటరు రాయి వద్ద ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కొండను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న పలువురు భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ అతివేగంగా బస్సును నడపడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. తిరుపతి నుంచి తిరుమలకు వస్తుండగా తిరుమలకు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందిన వెంటనే ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరిం చారు. గాయపడిన వారిని 108 వాహనంలో తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రికి తరలించారు.

## విమానాశ్రయంలో ఎంఆర్‌వో సెంటర్ : ఎంపీ



రేణిగుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల అతి త్వరలో రేణిగుంట విమానాశ్రయంలో ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటు జరుగుతుందని ఎంపీ గురుమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల మరమ్మతు, నిర్వహణ చేపట్టేందుకు ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటు కోసం గతంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రితో పలుమార్లు సంప్రదింపులు జరిపిన విషయం అందిరికి తెలిసిందే. హైదరాబాద్‌లో జరిగిన ఇన్వెస్ట్ ఇండియా శిఖరాగ్ర సమావేశం వేదికగా ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటు కోసం ఔత్సాహిక కంపెనీలను టెండర్ల ఆహ్వానించారు. ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన కెనెడా ఏవియేషన్ కంపెనీ ప్రతినిధులతో కలసి ఇన్వెస్ట్ ఇండియా ప్రతినిధులు తిరుపతి విమానాశ్రయంలో ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలను గురువారం పరిశీలించారు. విమానాశ్రయం సమీపంలోని ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ని సందర్శించారు. అనంతరం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తితో తిరుపతిలోని కార్యాలయంలోకలిశారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతోపెద్ద నగరాలతో ధీటుగా తిరుపతి నగరాన్ని తిరుపతిజిల్లాని అభివృద్ధి పథంలో నడిపేందుకు గాను రూపొందించబడిన ప్రణాళికలో భాగంగా తిరుపతి విమానాశ్రయంలో ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటు చేయడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేశారు. ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటుకు కెనెడా ఏవియేషన్ కంపెనీ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారని రానున్న 6 నెలల సమయంలో ఎంఆర్‌వో సెంటర్ ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల స్థానికంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఎంపీ గురుమూర్తి అన్నారు.

## గాలి భానుప్రకాష్‌ను అరెస్టు చేయాలి

### వైసిపి నాయకులు డిమాండ్-పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు




నగరి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజాను ఉద్దేశించి అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ నగరి ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్‌ను చర్యలు చేపట్టాలని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్ష శిబిరంలో మహిళా మంత్రిని చులకన భావంతో మాట్లాడడంపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మేరకు అతనిని అరెస్ట్ చేయాలంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు పట్టణంలోని టవర్ క్లాక్ వద్దకు చేరుకుని ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వైసిపి మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళా మంత్రిని నీచ పదజాలంతో నిందించిన భానుప్రకాష్‌లాంటి వారు సమాజానికి చేటు అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు పాస్ అయిన నేపథ్యంలో భాను ప్రకాష్ లాంటి వ్యక్తి చేసిన దిగజారుడు వ్యాఖ్యలు మహిళలను అణిచివేత దిశగా తీసుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి స్థాయికి వెళ్లిన మహిళలనే కించపరుస్తూ మాట్లాడే భాను ప్రకాష్ ఇక సామాన్య మహిళలకు ఏ పాటి గౌరవం ఇస్తారో అర్థం అవుతోందని పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో భానుప్రకాష్ ఇంట్లో దాక్కుంటే... మంత్రి రోజా ప్రజలకు అండగా నిలిచారని, మందులు, నిత్యావసర వస్తువులు ఉచితంగా నియోజకవర్గమంతా పంపిణీ చేశారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజల పట్ల బాధ్యత వున్నట్టు ప్రేమను ఒలకబోస్తూ తిరుగుతున్నారని, మంత్రిని రాజకీయంగా ఎదుర్కోలేక ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను దూషించిన భానుప్రకాష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్ష ంలో తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ పి.జి.నీల మేఘం, ఎంపిపి భార్గవి, కౌన్సిలర్లు దయానిధి, గోపాల్‌రెడ్డి, విజయపురం మండలానికి చెందిన ఎంపిటిసి రాజగోపాల్, కోఆప్షన్ సభ్యులు ఎల్లప్ప రెడ్డి, నాయకులు ఇంద్రయ్య, యాకూబ్, సలీమ్, నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్ పుస్తకాన్ని ఆవిష్కరించిన టిటిడి ఛైర్మన్

తిరుమల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి : తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్ పేరుతో ది హిందూ ఆంగ్ల దినపత్రిక ముద్రించిన పుస్తకాన్ని గురువారం చెన్నై సమాచార కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించారు. తిరుమల చరిత్ర విశేషాలతో ఈ పుస్తకం (కాఫీ టేబుల్ బుక్) ముద్రించారు. చెన్నై స్థానిక సలహా మండలి ఛైర్మన్ శేఖర్ రెడ్డి, ది హిందూ సిఈవో నవనీత్, బిజినెస్ లైన్ ఎడిటర్ రఘువీర్ శ్రీనివాసన్, మ్యాగజైన్స్, ప్రత్యేక ప్రచురణల విభాగం హెడ్ ఆర్. శ్రీనివాసన్, తమిళనాడు సర్క్యులేషన్ విభాగం సీనియర్ జనరల్ మేనేజర్ బాబు విజయ్ పాల్గొన్నారు.